విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 25, మార్చి 2024

పెద్దకొండయ్య మరణం సీపీఐ పార్టీకి తీరని లోటు..

పుట్లూరు-విశాలాంధ్ర: మండల పరిధిలోని అరకటివేముల గ్రామానికి చెందిన పెద్ద కొండయ్య మరణం పార్టీకి తీరని లోటని సిపిఐ మండల కార్యదర్శి పెద్దయ్య,తాడిపత్రి టౌన్ సిపిఐ కార్యదర్శి చిరంజీవి పేర్కొన్నారు. పెద్ద కొండయ్య ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని సీపీఐ మండల సమితి తరపున తెలియజేశారు. కామ్రేడ్ పెద్దకొండయ్య పార్థిక దేహానికి నివాళులు అర్పించి కుటుంబానికి అండగా ఉంటామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు రాజు, డిహెచ్పిఎస్ మండల అధ్యక్ష కార్యదర్శి, రమేష్, పెద్దన్న,శాఖ కార్యదర్శి ఓబులపతి, శివ,దవీద్, బాల కొండయ్య, సూరి, వీర,నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

కరువు ప్రాంత రైతులను ఆదుకోవాలి..

-రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సి.మల్లికార్జున డిమాండ్..

విశాలాంధ్ర బ్యూరో, అనంతపురం : పంట చేతికి అందే సమయంలో వర్షాలు రానుందున అనంత రైతు నిత్యం కరవు గురౌతున్న విషయం ప్రభుత్వ పెద్దలకు తెలిసిందే. అయితే రైతు లను ఆదుకుందామను ఆలోచన లేదని జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి సి.మల్లికార్జున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను విమర్శించారు. ఆదివారం ఆయన పలు గ్రామాలు తిరిగి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పది సంవత్సరాల్లో ఏడేళ్ళ కరవు రైతులను కరువు కాటేసిందని. అతివృష్టి, అనావృష్టితో అల్లాడిపోయారని పేర్కొన్నారు. ఇది అనంతపురం జిల్లా వాసు లకు నిత్యకృత్యమైందన్నారు. ప్రస్తుతం ఉమ్మడి అనంతపురం జిల్లాలోని 63 మండలాల్లో కరువు రాజ్యమేలుతున్నా ప్రభుత్వ యంత్రాంగం మొద్దునిద్ర నటిస్తోందని మండిపడ్డారు. కరువు మండలాలుగా ప్రకటించాల్సిన సర్కార్ గోరంత సాయం చేసి కొండంత చెప్పుకుని చేతులు దులుపుకుందని విమర్శించారు. ఏటా జిల్లా రైతాంగం నష్టాలు చవిచూస్తున్నారని వాపో యాడు. సాగునీరు లేక మాగాని భూములు ఎండిపోతున్నాయి. తాగడానికి గుక్కెడు మంచి నీళ్లు దొరక్క గ్రామీణ వాసులు అల్లడిపోతున్నారు. పరిస్థితి ఇలా ఉంటే అధికా రులు, అధికార పార్టీ ప్రజాప్రతి నిధులు ఎన్ని కల హడావిడిలో మునిగి తేలుతు న్నారని రైతు సమస్యలు పట్టించుకోవడం లేదన్నారు. అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాలో గడిచిన ఖరీఫ్ సీజన్లో నష్టపోయిన రైతులకు పంట నష్టపరిహారం, పంటల బీమా అరకొరగా అందడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. జిల్లా ప్రజా ప్రతినిధులు కూడా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి నష్ట పోయిన రైతులకు పరిహారం అందించడానికి ఎలాంటి చొరవ చూపడం లేదు. కరువు బృందాలు జిల్లాలో పర్యటించి నష్టాన్ని అంచనా వేసి ఉన్నతాధికారులకు పంపినా ఫలితం లేకుండా పోయిందని మల్లికార్జున ఆరోపించారు. కరువు రైతులను ఆదుకోవాలని రైతు సంఘం ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడ తామని మద్దతుగా రైతులు కలసి రావాలని పిలుపునిచ్చారు

30 లీటర్ల నాటు సారా స్వాధీనం

విశాలాంధ్ర బ్యూరో, అనంతపురం : కంబదూరు మండలం గొల్లపల్లి గ్రామంలో ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశాలతో ఆదివారం పోలీసుల దాడులు నిర్వహించారు. ఎస్సై ఆంజనేయులకు ఓ పాడుబడిన ఇంట్లో నాటు సారా కల్గిన సీసాలు గుట్టుగా దాచి పెట్టినట్లు పక్కా సమాచారం అందింది. కళ్యాణదుర్గం డీఎస్పీ బి.శ్రీనివాసుల పర్యవేక్ష ణలో ఎస్సై ఆధ్వర్యంలో పోలీసులు పాడుబడిన ఇంట్లో దాడులు నిర్వహించి ప్లాస్టిక్ కడవ, బాటిళ్లలో నింపిన 30 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

మున్సిపల్ కార్మికులపై ప్రభుత్వం నిరంకుశత్వం పాలన ...

ఏఐటీయూసీ రాష్ట్ర నాయకుడు సుబ్బరాయుడు

విశాలాంధ్ర-జేఎన్టీయూఏ: మున్సిపల్ కార్మికులపై ప్రభుత్వం నిరంకుశత్వం పరిపాలన సాగిస్తూ.. హక్కులను హరిస్తున్నదని ఏఐటీ యూసీ రాష్ట్ర నాయకుడు సుబ్బరాయుడు పేర్కొన్నారు. ఆదివారం సీపీఐ పార్టీ కార్యాలయంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్, ఇంజనీ రింగ్ కార్మికుల సమావేశం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.రాజేష్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సుబ్బరాయుడు మాట్లాడుతూ.. వైసీపీ ప్రభుత్వం సమాన పనికి సమాన వేతనం ఇవ్వకుండా శ్రమ దోపిడీ చేస్తున్నదని అన్నారు. కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పిస్తామని నాడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చెప్పిన సీఎం జగన్ మాటను మరిచారన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.రాజేష్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం జీవోలు విడుదల చేస్తుంది వాటి అమలకు చర్యలు చేపట్టడంలో నిర్లక్ష్యపు వైఖరి అనుసరిస్తే పెద్దఎత్తున ఉద్య మాలు చేస్తామన్నారు. కార్మికుల సంక్షేమం, ప్రగతికి, హక్కుల సాధన, ఉద్యోగుల భద్రతకు నిరంతరం అందిస్తామన్నారు. జిల్లా సెక్రెటరీ రాజారెడ్డి మాట్లాడుతూ.. కార్మిక సంఘాల అన్నింటినీ ఒకే తాటికి తెచ్చి కార్మికుల హక్కుల రక్షణకు ఉద్యమిస్తున్న ఏఐటీయూసీ అని అన్నారు. కార్మిక హక్కుల చట్టాలు అమలుకు ఐక్యతగా ఉద్యమిం చాలని పేర్కొన్నారు. సీఐటీయూ వాటర్ సోర్స్ ఉద్యోగులు ఏఐటీయూ సీలోకి స్వాగతించారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్మిక ఉద్యోగులు, ఔట్ సోర్సింగ్, వాటర్‌సోర్స్ ఉద్యోగులు పాల్గొన్నారు.

అధికారంలోకి రాగానే పేరూరు ప్రాజెక్టుకు నీరు

- భూములు ఇచ్చిన రైతులకు పరిహారం
- రెచ్చగొట్టేందుకు యువతను పురికొల్పుతున్నారు..
- ఏకపక్షంగా వ్యవహరిస్తున్న పోలీసులు, అధికారులపై ఫిర్యాదులు చేస్తాం : మాజీ మంత్రి పరిటాల సునీత

విశాలాంధ్ర-అనంతపురం రూరల్: టీడీపీ అధికారంలోకి రాగానే పేరూరు ప్రాజెక్టుకి కచ్చితంగా నీరు అందిస్తామని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. కనగానపల్లి మండలంలో రెండోరోజు కెఎన్.పాళ్యం, శివపురం కొట్టాల, శివపురం, మద్దలచెరువు, మద్దలచెరువు తాండ, వేపకుంట, కొండపల్లి గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా టీడీపీ అధినేత చంద్రబాబు ప్రకటించిన బాబు సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. పరిటాల సునీత మాట్లాడుతూ రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి అసమర్థత వల్ల పేరూరు ప్రాజెక్టుకు నీరు అందలేదని, గతంలో తాము మొదలుపెట్టిన ప్రాజెక్టు ఇప్పటివరకు ఒక్క అడుగు ముందుకు పడలేదన్నారు. కనీసం రైతులకు పరిహారం ఇవ్వలేదని, తాము అధికారంలోకి వచ్చిన వెంటనే భూములు ఇచ్చిన రైతులందరికీ పరిహారం కచ్చితం గా చెల్లిస్తామన్నారు. కర్ణాటక నుంచి నీరు తెచ్చామని గొప్పలు చెప్పుకుంటూ ఐదేళ్ళు కాలం గడిపారని అన్నారు. కనీసం వర్షానికి డ్యాం నిండితే ఆ నీటిని కూడా రైతులకు సక్రమంగా అందించలేని దుస్థితి వైసీపీదన్నారు. ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి సోదరుల వల్ల సొంత పార్టీ నాయకులకు కూడా న్యాయం చేయలేదని విమర్శిం చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా తాను మద్దలచెరువు గ్రామానికి వెళ్లగా అక్కడ వైసిపి నాయకులు కవ్వింపు చర్యలకు పాల్పడడం శోచనీయం అన్నారు. కొందరు యువకులు మద్యం సేవించి వైసిపి జెండాలు పట్టుకొని అడ్డు తగిలా రని..అక్కడే ఉన్న పోలీసులు వారిని అడ్డుకోకపోగా టిడిపి నాయకులను అక్కడి నుంచి వెళ్లిపోవాలంటూ హెచ్చరించడం దారుణమన్నారు. పైగా టిడిపి నాయకులు శాంతియుతంగా ప్రచారం చేస్తున్న వీడియోలను తీస్తూ బెదిరింపులకు పాల్పడ్డా రన్నారు. వారిని పోలీసులు వారిని అడ్డుకోకపోగా.. మా కార్యకర్తలను హెచ్చరిస్తు న్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై ఎస్పీకి ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేస్తామని స్పష్టం చేశారు. మద్దలచెరువు గ్రామాన్ని ఎవరు అభివృద్ధి చేశారో ఒకసారి వైసీపీ నాయకులు తెలుసుకోవాలన్నారు. వైసీపీ ప్రభుత్వ దాష్టీకానికి చేనేత కుటుంబం బలైందని, రెవెన్యూ సిబ్బంది ద్వారా వైసీపీ నాయకులు చేసిన అధికారిక కబ్జా నిండు కుటుంబం ఉసురుతీసిందన్నారు. సీఎం సొంత జిల్లాలోనే పేదల భూములు లాగేసుకుంటున్నారంటే ఇక రాష్ట్ర పరిస్థితి ఏంటో అర్థం చేసుకోవచ్చని అన్నారు.

శంకర్ నారాయణను కలిసిన కురుబ కులస్తులు

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: మండల పరిధిలోని కురుబ కులస్థు లందరూ ఆదివారం రాయ దుర్గంలో వైసీపీ ఎంపి అభ్యర్థి శంకర్‌నారా యణను మర్యాద పూర్వకంగా కలిశారు. శంకర్ నారాయణ, రాయ దుర్గం ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ కురుబ కులస్థులందరూ వైసీపీ పార్టీకి ఓటువేసి ఎమ్మెల్యేగా మెట్టు గోవింద రెడ్డిని, ఎంపీగా శంకర్‌నారాయణను, ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్ రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో హీరేహాళ్ రమేష్, కురు బ ఎర్రిస్వామి, గంగాధర, చిదానంద, తిమ్మలాపురం కురుబ ఆనంద్, కురుబ వన్నూరు స్వామి, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

ప్రజా శ్రేయస్సే మా లక్ష్యం...

విశాలాంధ్ర-తాడిపత్రి : నియోజకవర్గ ప్రజా శ్రేయస్సే మా లక్ష్యమని జై భీమ్‌రావ్ భారత్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వై.వీర నాగరాజు అన్నారు. ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జై భీమ్ రావ్ భారత్ పార్టీని నియోజకవర్గ ప్రజలు రాబోవు ఎన్నికలలో ఆదరిస్తే నియోజకవర్గంలోని ప్రతి మండలానికి ఉచిత అంబులెన్స్ ఏర్పాటు చేస్తామన్నారు. అల్ట్రాటెక్, పెన్నా, సాగర్ సిమెంట్, స్టీల్ ప్లాంట్, సోలార్ ప్లాంట్ తదితర కర్మాగారాలలో నియోజక వర్గ ప్రజ లకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. పదో తరగతి నుండి ఐఏ ఎస్, ఐపీఎస్ విద్యార్థులకు ఉచిత శిక్షణ ఇప్పించి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. వికలాంగులకు స్వయం ఉపాధి కల్పిస్తామన్నారు. తల్లిదండ్రి లేని పిల్లలను గుర్తించి వారి చదువు, సౌకర్యాలు తమ పార్టీనే చూస్తుందని చెప్పారు.

జగనన్నను సీఎంను చేసుకుందాం

విశాలాంధ్ర-శింగనమల: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎం వీరాంజనేయులు ఇంటింటా ప్రచార కార్యక్రమం గార్లదిన్నె మండలంలో జోరుగా నిర్వహించారు. గార్లదిన్నె మండలం పెనకచెర్ల డ్యామ్, పెనకచెర్ల గ్రామాల్లో మన ఊరికి మన వీర కార్యక్రమంలో భాగంగా ఎన్నికల ప్రచారంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలసి ఇంటింటా ప్రచారాన్ని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.వీరాంజనేయులు నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజల్ని ఆప్యాయంగా పులకరిస్తూ, జగనన్న చేసిన మేలుని వారికి వివరిస్తూ, మంచి పాలన ఇలానే కొన సాగాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని చేయాలని కోరారు,

కామ్రేడ్ వీకే వెంకట్రామిరెడ్డికి ఘన నివాళి

సేవలను గుర్తు చేసుకున్న సీపీఐ నాయకులు ..

వెంకట్రామిరెడ్డికి నివాళులు అర్పిస్తున్న సీపీఐ నాయకులు

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలోని నారాయణ స్వామి కాలనీలో ఉన్న సిపిఐ పార్టీ కార్యాలయంలో ఆదివారం కామ్రేడ్ వికె వెంకట్రామిరెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా సిపిఐ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్, వెంకట్రామిరెడ్డి జోహార్ అంటూ నినాదాలు చేస్తూ ఘనంగా నివాళులర్పించారు. సీపీఐ నాయకులు మాట్లాడుతూ వికే వెంకట రామిరెడ్డి విద్యార్థి దశలోనే కమ్యూనిస్టు ఉద్యమంపై ఆకర్షితులై అఖిలభారత విద్యార్థి ఫెడరేషన్ లో క్రియాశీలకంగా పని చేశారన్నారు. అదేవిధంగా యాడికి మండలం వేములపాడు గ్రామపంచాయతీ సర్పంచ్‌గా, సింగిల్ విండో అధ్యక్షుడిగా బాధ్య తలు నిర్వహించారని, కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణంలోనూ, భూస్వామ్య పెత్తందారులకు ఆ ప్రజాస్వామిక పాలకులకు వ్యతిరేకంగా సాగిన ఉద్యమాల్లో ముందు వరసలో నిలిచారని. నిత్యం ప్రజల పక్షాన నిలబడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం చేసిన ఉద్యమాలు ఎందరికో ఆదర్శంగా నిలిచారన్నారు. అమరజీవి కామ్రేడ్ వీ. కే.ఆదినారాయణ రెడ్డి గారి స్ఫూర్తితో ఆ కుటుంబం మొత్తం కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణంలో భాగమైం దన్నారు. కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు లక్ష్మయ్య, శ్రీరాములు, తాడిపత్రి సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి రంగయ్య, యాడికి సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ, సిపిఐ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వెంకటరాముడు యాదవ్, మండల సహాయ కార్యదర్శి వడ్డే రాముడు, చేనేత కార్మిక సంఘం మండల కార్యదర్శి బండారు రాఘవ, సీపీఐ నాయకులు ఆదినారాయణ యాదవ్ బాలన్న, సుంకిరెడ్డి, నారా యణ స్వామి, కుళాయి రెడ్డి, చౌడయ్య, పాండు, వెంకటస్వామి, ఆంజనేయులు వెంకటయ్య, జయరాముడు పాల్గొన్నారు.

కుర్ని కులస్తుల అభివృద్ధికి తోడ్పాటునందిస్తాం..

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: అనంతపురం నగరంలో జరిగిన కుర్ని కులస్తుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వైసీపీ బీసీ సెల్ జోనల్ ఇంచార్జ్ బీసీ రమేష్ గౌడ్,అనంతపురం రూరల్ సర్పంచ్ ఉదయ్ శంకర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. సీఎం జగన్మోహన్ రెడ్డి బడుగు బలహీన వర్గాలకు ఎంతో మేలు చేసారన్నారు. కుర్ని కులస్తులకు అభ్యున్నతికి కృషి చేస్తామన్నారు. రానున్న ఎన్నికల్లో మరోసారి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమం వైఎస్సార్సిపి రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి సంపంగి గోవర్ధన్,మార్కెట్ యార్డ్ చైర్మన్ ఫయాజ్ బాషా, జ్యోగి రాజేంద్ర, కూర్ని సంఘం అధ్యక్షుడు మహాదేవ ప్రసాద్,వర్కింగ్ ప్రెసిడెంట్ రఘు,బీసీ నాయకులు శ్యామ్, చంద్ర శేఖర్, కాశన్న, లోక్ నాథ్, ముకుందప్ప, రామ కృష్ణ,విజయ్ కుమార్, మోహన్, రామచంద్ర, శ్రీహరి, చంద్ర శేఖర్, సోమ శేకర్,శివ ప్రసాద్,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలకు సిద్ధం కండి ...

గుంతకల్లు నియోజకవర్గ వైకాపా అభ్యర్థి వెంకటరామిరెడ్డి

విశాలాంధ్ర-పామిడి: పట్టణ పరిధిలోని వైకాపా కార్యాలయంలో ఆదివారం 1,2,3,4 వార్డుల నాయకులతో గుంతకల్లు నియోజకవర్గం వైకాపా అభ్యర్థి వై.వెంకటరామిరెడ్డి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే 13న జరుగుతున్న ఎన్నికల సమరానికి సన్నద్ధం కావాలని వైకాపా శ్రేణులకు పిలుపునిచ్చారు. గడిచిన 4 సంవత్సరాల 9 నెలలు ఒక ఎత్తు.. ఈ 49 రోజుల గడువు దినాలు ఒక ఎత్తన్నారు. దినచర్యగా నాయకులు కార్య కర్తలు ప్రతి వార్డులో ఇంటింటికీ వెళ్ళి జగనన్న సంక్షేమ పథకాలు అభివృద్ధి గురించి వివరించాలన్నారు. ప్రత్యర్థి ఎవరైనా సరే మన విజయానికి ఢోకా లేదన్నారు. అర్హులకు సంక్షేమ ఫలాలు ఎవరికైనా అందకపోతే వాటిని గుర్తించి అమలుకై ప్రయత్నించాలని, డ్రైనేజీలు, సీసీ రోడ్లు విద్యుత్ స్తంభాలు బల్బులు నీటి కొళాయిలు అన్నీ మంజూరు చేస్తామని తెలపాలన్నారు. అనంతరం ఐదవ వార్డులో ఎన్నికల ప్రచారం చేసారు. కార్యక్రమంలో ఎంపీపీ బోగాతి మురళీ మోహన్ రెడ్డి, జెడ్పీటీసీ మదుసూధన్ రెడ్డి,మాజీ మార్కెట్ యార్డ్ చెన్నకేశవరెడ్డి, జానకీరామిరెడ్డి, సునీల్ రెడ్డి, టౌన్ కన్వీనర్ జోజోడె కుమార్,పార్వశ్వర్ రెడ్డి, రామచంద్రారెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, అనిల్‌కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు

విశాలాంధ్ర-తాడిపత్రి: పట్టణంలోని గన్నవారిపల్లి కాలనీలో ఆదివారం ఉమ్మడి గురు ప్రసాద్ సేవ ట్రస్ట్ అధ్యక్షుడు, తెలుగుదేశం నాయకుడు ఉమ్మడి గురు ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో రంజాన్ సందర్భంగా రోజాలో ఉన్న ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ముస్లింలు రంజాన్ మాసంను పవిత్రంగా భావిస్తారు. ఈ మాసంలో ప్రతి ఒక్కరూ రోజా ఉంటూ ఐదు పూటల నవాజ్ చేస్తూ ప్రత్యేక ప్రార్థనలు చేస్తూ ఉంటారు. అందుకు గాను తాను రోజా ఉన్న ముస్లింలకు ప్రతి సంవత్సరం మాదిరిగనే ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశానని చెప్పారు. కార్యక్రమంలో ఉమ్మడి గురు ప్రసాద్ సేవా ట్రస్ట్ సభ్యులు, ముస్లింలు పాల్గొన్నారు.

పార్థసారథికి గజమాలతో సన్మానం

విశాలాంధ్ర-బొమ్మనహాళ్ : హిందూపురం తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అభ్యర్థి బి కె పార్థసారథిని ఆదివారం అనంతపురంలోని బికే పార్థసారథి స్వగృహం వద్ద రాయదుర్గం మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్కె మల్లికార్జున, వెంకటేష్ ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు యువరాజ్, నితీష్, నవీన్‌కుమార్, కనేకల్ సోల్లాపురం టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

29న కృష్ణమాదిగ సభను విజయవంతం చేయండి...

వీహెచ్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న పిలుపు

విశాలాంధ్ర-కూడేరు : ఉమ్మడి అనంతపురం జిల్లా కేంద్రంలో ఏపీ లైటింగ్స్ సమావేశ మందిరంలో ఈనెల 29న కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో జరిగే సభను ఉమ్మడి జిల్లాల నలుమూలల నుండి వేలాది మంది తరలివచ్చి జయప్రదం చేయాలని వీహెచ్పీ ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న పిలుపునిచ్చారు. ఆది వారం ఆయన కూడేరులో విలేక రులతో మాట్లాడుతూ ఏబీసీడీ వర్గీకరణలో భాగంగా ఈ సమా వేశం ఏర్పాటుచేశామని, సమావే శంలో పలు కీలక నిర్ణయాలు తీసుకుంటామని, మాదిగ ఉప కులాల ప్రజలు, ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి వీహెచ్‌పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు భారీఎత్తున పాల్గొనాలని, భవిష్యత్తులో కృష్ణమాదిగ తీసుకొనే నిర్ణయాల్లో ప్రతిఒక్కరూ కూడా భాగస్వాములు కావాలని కోరారు. ఎమ్మా ర్పీఎస్ మండల అధ్యక్షుడు పాల ఈశ్వరయ్య తదితరులున్నారు.

పార్శిల్ సర్వీస్ కార్యాలయాల్లో పోలీసుల ఆకస్మిక తనిఖీలు...

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: ఎన్నికల వేళ... ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశాలతో జిల్లా కేంద్రంతో పాటు మున్సిపల్ పట్టణాలలో ఉన్న పార్శిల్ సర్వీస్ కార్యాలయాలు, గోదాముల్లో ఆయా పోలీసులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. నవత, ఎస్ఆర్ఎంటి, టి.వి.ఎస్, బిఎంపిఎస్ లతో పాటు ఆర్టీసీ బస్టాండు రైల్వే స్టేషన్లలో ఉన్న పార్శిల్ సర్వీస్ కార్యాలయాలలో సోదాలు నిర్వహించారు. ప్రతీ పార్శిల్ ను క్షుణ్ణంగా పరిశీలించారు. ఎన్నికల తాయిలాలలో భాగంగా చీరలు, గడియారాలు మరియు మత్తు పదార్థాలు అక్రమంగా పార్శిల్ సర్వీస్ ద్వారా తరలించే అవకాశం ఉండటంతో వీటిని చెక్ పెట్టేందుకు తనిఖీలు కొనసాగాయి. ఓటర్లను ప్రలోభపెట్టే ఏ అవకాశాన్నైనా వదలకుండా పోలీసులు నిఘా పెట్టారు.

శిద్ధరాంపురంలో ఫ్లాగ్ మార్చ్ ...

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: ఆత్మకూరు మండలం పి.శిద్ధరాంపురం గ్రామంలో కేంద్ర సాయుధ బలగాలు ఆదివారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించాయి. జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశాల మేరకు ఇటుకలపల్లి సి.ఐ నరేంద్రరెడ్డి, ఆత్మకూరు ఎస్సై మునీర్‌ల ఆధ్వర్యంలో ఇటుకలపల్లి సర్కిల్ పోలీసు సిబ్బంది మరియు బిఎస్ఎఫ్ బలగాలు కవాతు చేశారు. సార్వత్రిక ఎన్నికలలో నిర్భయంగా, స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని సి.ఐ సూచించారు. ప్రజల్లో భరోసా నింపడమే కవాతు ఉద్దేశమని సి.ఐ పేర్కొన్నారు.

అన్ని వర్గాలు అభివృద్ధి కావాలంటే టీడీపీ అధికారంలోకి రావాలి ..

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందా లంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని మాజీ మంత్రి, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు, తెదేపా రాయదుర్గం అభ్యర్థి కాలవ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. ఆదివారం పులకుర్తి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా గ్రామస్థులు, టీడీపీ నాయకులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఇంటింటా తిరుగుతూ సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా కాలువ మాట్లాడుతూ రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలంటే అనుభవజ్ఞుడైన చంద్రబాబును ముఖ్యమంత్రి చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. గతంలో తెలుగుదేశం పార్టీ అధికా రంలో ఉన్నప్పుడు రాష్ట్రం సుభిక్షంగా ఉండేదని, ఇష్టానుసారంగా విద్యుత్, నిత్యావసర ధరలు పెంచి ప్రజల నడ్డివిరుస్తున్న ఈ వైసీపీ ప్రభుత్వానికి బుద్ధిచెప్పాల్సిన సమయం ఆసన్న మైందన్నారు. కార్యక్ర మంలో మండల కన్వీనర్ హనుమంతరెడ్డి, కాదలూరు మోహన్‌రెడ్డి, ఎంపీడీ మొండి మల్లికార్జున, మురడి గంగాధర, పులకుర్తి మంజు నాథ, హీరేహాళ్ శ్రీరాములు, ఓబుళాపురం తాయప్ప, బించే బసప్ప, మాకాని వెంకటేష్, సీనియర్ నాయకుడు కల్యం తిప్పేస్వామి, నాగలా పురం గోవింద, సిద్దాపురం ఉమేష పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

పరాకాష్టకు చేరిన భూ అక్రమాలు

- పరాకాష్టకు చేరిన భూ అక్రమాలు..
- భూదాహానికి కుటుంబం బలి రూ.50 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి
- ఏపీ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటనారాయణ

విశాలాంధ్ర-ధర్మవరం : పరాకాష్టకు చేరిన భూ అక్రమాలు అరికట్టే వారు లేరని, భూదాహానికి ధర్మవరంకు చెందిన కుటుంబం బలి కావడం చాలా బాధాకరమని, ఆ కుటుంబానికి ప్రభుత్వం వెంటనే రూ.50 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని ఏపీ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 23వ తేదీ కడప జిల్లా పవిత్ర పుణ్యక్షేత్రమైన ఒంటిమిట్టలోని మాధవరం వీవర్స్ కాలనీలో జరిగిన దుర్ఘటన యావత్ రాష్ట్ర ప్రజలను విష్మయానికి గురిచేసిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. చేతి మగ్గం ద్వారా జీవనం గడుపుతున్న పాలెం సుబ్బారావు కుటుంబం ముక్కుమ్మడిగా ఆత్మహత్యలకు పాల్పడిన సంఘటన ఎంతో బాధను కలిగిస్తూ విష్మయానికి గురి చేసిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి సొంత జిల్లాలో ఈ ఘటన జరగడం బాధాకరమని, సుబ్బారావు పూర్వీకులు సంపాదించిన భూమిని వారికి తెలియకుండా కట్టా శ్రావణి పేరుతో ఆన్లైన్లో నమోదు చేయడం వల్ల భూమి కబ్జాకు గురి అయిందన్న విషయమును తెలుసుకున్న సుబ్బారావు కుటుంబం ఆత్మహత్యకు పాల్పడిందని తెలిపారు. దీనికి అధికారపక్ష నాయకులు రెవెన్యూ అధికారులు బాధ్యత వహించాలని వారు డిమాండ్ చేశారు. ఆత్మహత్యలకు కారకులైన రెవెన్యూ అధికారులపై, అధికార పక్ష నాయకులపై వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. తక్షణం వారి కుటుంబ వారసులకు వారి భూమిని స్వాధీనం చేసి మృతులకు 50 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా ప్రభుత్వ వెంటనే చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో చేనేత కుటుంబానికి జరిగిన అన్యాయాన్ని పరిగణలోనికి తీసుకొని రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు. అదేవిధంగా రాష్ట్రంలో ఉన్న అన్ని చేనేత కార్మిక సంఘాలను ఐక్యం చేసి మృతి చెందిన వారి కుటుంబానికి అండగా నిలబెడతామని తెలిపారు. కడప జిల్లా మొత్తం భూకబ్జాలు పెరిగిపోయాయి అని తెలిపారు. ఈ భూ కబ్జాలకు అధికారులు సహకరిస్తున్న కారణంగానే విచ్చలవిడిగా కబ్జాలు జరుగుతున్నాయని, ఆ కబ్జాలను పోరాటాల ద్వారా ఆపుతామని తెలిపారు.

గొడవలు సృష్టిస్తే కేసులు నమోదు చేస్తాం

వన్ టౌన్ సిఐ సుబ్రహ్మణ్యం, టూ టౌన్ సిఐ. అశోక్ కుమార్

విశాలాంధ్ర-ధర్మవరం : రౌడీ షీటర్లు గొడవలు సృష్టిస్తే కఠిన చర్యలతో పాటు కేసులు కూడా నమోదు చేస్తామని వన్‌టౌన్ సీఐ సుబ్రహ్మణ్యం టూ టౌన్ సిఐ అశోక్ కుమార్లు తెలిపారు. ఆదివారం వారు ఆయా పోలీస్ స్టేషన్‌లో రౌడీ శీటర్లను పిలిపించి వారికి తగిన కౌన్సిలింగ్‌లు ఇచ్చారు. అనంతరం సిఐలు మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా రౌడీ షీటర్లు ఎక్కడైనా, ఏ ప్రాంతంలో నైనా గొడవలు పడిన, గొడవలు సృష్టించిన వారే కారకులు అయిన ఎడల కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రౌడీ షీటర్లపై ఎప్పటికప్పుడు పోలీసులు నిఘా ఉంటుందని తెలిపారు. రౌడీషీటర్లగా మీరు ఏం చేస్తున్నారు అనే విషయంపై ప్రత్యేక నిఘా పెట్టడం కూడా జరిగిందని తెలిపారు. పట్టణ పరిధిలోని టీకేఫులు, డాబాలు, హోటల్లో కూడా తనిఖీ చేయడం జరిగిందని తెలిపారు. ఇటువంటి చోట్ల టీ తాగుతూ మాట్లాడుతున్నారని ఎన్నికల సమయంలో ఇలా గుంపులు గుంపులుగా ఉండటం వల్ల రాజకీయంగా గొడవలు జరిగే ప్రమాదం ఉందని తెలిపారు. కావున టీ కేఫ్‌లలో ఎక్కువ మంది కూర్చోకుండా చూసుకోవాలని ఆ యజమాలను కూడా స్వయంగా హెచ్చరించడం జరిగిందని తెలిపారు.

బ్రహ్మ గరుడోత్సవంపై ఊరేగిన నారసింహుడు

గోవింద నామస్మరణతో మార్మోగిన ఆలయం

విశాలాంధ్ర-కదిరి: నవ నారసింహ క్షేత్రాల్లో ఒక్కటైన శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నారసింహుడు బ్రహ్మ గరుడోత్సవంపై ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. ఇందులో భాగంగా ఆదివారం ఖాద్రీశుని ప్రత్యేకంగా అలంకరణ చేసిన పల్లకీలో ఉంచి ఆలయ ప్రధాన అర్చకులు ఏవి.నరసింహచా ర్యులు,పార్థసారదిచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఉదయం,రాత్రి తిరుమాడ వీధులలో విహరించిగా భక్తులు భక్తిశ్రద్ధలతో భజనలు చేస్తూ కాయకర్పూరం అందచేసి మొక్కులు తీర్చుకొన్నారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఎంతో ఆకట్టుకుం టున్నాయి. డీఎస్పీ శ్రీలత ఆధ్వర్యంలో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆలయ ఉప కమిషనర్ వెండిదండి శ్రీ నివాసరెడ్డి, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

చేనేత కార్మికుడి కుటుంబం ఆత్మహత్యకు కారణమైన రెవెన్యూ అధికారులను సస్పెండ్ చేయాలి

విశాలాంధ్ర-ధర్మవరం: చేనేత కార్మికుడు సుబ్బారావు కుటుంబం ఆత్మహత్యకు కారణమైన రెవెన్యూ అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని శ్రీ సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ తొగట వీర క్షత్రియ సంఘం జిల్లా అధ్యక్షుడు పరిసే సుధాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైయస్సార్ జిల్లా ఒంటిమిట్ట మండలం కొత్త మాధవరంలో పద్మశాలి ఒకే కుటుంబంలో ముగ్గురు ఆత్మహత్య చేసుకోవడం చాలా బాధాకర మని, రాష్ట్రంలో ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రభుత్వం అధికారులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. మృతుడు సుబ్బారావు చేనేత కార్మికుడిగా ధర్మవరంలో జీవనం కొనసాగిస్తున్నాడని రెవెన్యూ అధికారుల కారణంగా శనివారం ఉదయం ఆయన భార్యా పద్మావతి కుమార్తె వినయ్ ఇంట్లో ఆత్మ హత్య చేసుకున్నారన్నారు. చేనేత కార్మికుడు సుబ్బారావు ఒంటిమిట్ట చెరువు కట్ట సమీపంలో రైలు కిందపడి బలవన్ మరణానికి పాల్పడ్డాడని, చేనేత కార్మికుల ఆత్మహత్యకు కారణమైన అధికారులపై చర్యలు తీసుకోవాలని, బాధిత కుటుంబానికి రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని పాండురంగ స్వామి దేవాలయంలో శ్రీ సత్యసాయి భజన మండలి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యులచే 300 మంది రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. 450 మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మానవసేవే మాధవసేవ అన్న పుట్టపర్తి బాబా స్ఫూర్తితో ఆశీస్సులతో ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని కన్వీనర్లు తెలిపారు. పేద ప్రజలను అనాథలను వివిధ రూపాల్లో ఆదుకున్నప్పుడే మానవతా విలువలు పెరుగుతాయని, మానవజన్మకు సార్థకం లభిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో కన్వీనర్ సాంబశివుడు, వెంకటేశులు, నాగిరెడ్డి, బండ్లపల్లి బదిరీ,శేషాచారి, కాకుమాని విద్యాసాగర్ పాల్గొన్నారు.

సూర్యప్రకాశ్ సేవలు అనన్యమైనవి

విశాలాంధ్ర-ధర్మవరం : బాస్కెట్‌బాల్ క్రీడల అభివృద్ధికి అనన్యమైన సేవలను ఆత్మీయ ట్రస్ట్ వైస్ చైర్మన్ శక్తిపీ సూర్య ప్రకాష్ రెడ్డి అందించారని ధర్మంబా బాస్కెట్బాల్ అసోసియేషన్ కార్యదర్శి వాయల్పాడు ఇదాయతుల్ల, కోచ్ సంజయ్ తెలిపారు. ఆదివారం సూర్య ప్రకాశ్ రెడ్డి జన్మదిన వేడుకలను స్థానిక బాస్కెట్‌బాల్ కోర్టులో క్రీడాకారుల నడుమ కేక్‌కట్ చేసి ఘనంగా నిర్వహించుకున్నారు. హిదాయతుళ్ళ, సంజయ్ మాట్లాడుతూ బాస్కెట్బాల్ సిమెంట్ కోర్టు నిర్మాణానికి రూ.6.95 లక్షల ఆర్థిక సహాయం అందించామని, ఆత్మీయ ట్రస్ట్ ద్వారా బాస్కెట్‌బాల్ కోచ్‌లను నియమించి, బాస్కెట్‌బాల్ క్రీడాభివృద్ధికి దోహదపడటం నిజంగా గర్వించదగ్గ విషయమని తెలిపారు. అలాంటి దాత జన్మదిన వేడుకలు మా మధ్య నిర్వహించుకోవడం మాకెంతో సంతోషంగా ఉందని తెలిపారు.

సమాజ శ్రేయస్సు కోసమే ఈ పౌర్ణమి గరుడ సేవ ....



విశాలాంధ్ర-ధర్మవరం: సమాజ శ్రేయస్సు కోసమే ఈ పౌర్ణమి గరుడ సేవను ధర్మవరం పట్టణంలో నిర్వహించడం మాకెంతో సంతోషంగా ఉందని లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ దాశెట్టి సుబ్రమణ్యం ఆలయ ఈవో వెంకటేశులు, వైస్ చైర్మన్ కుండా చౌదయ్య తెలిపారు. ఆదివారం పట్టణంలోని శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి దేవాలయంలో సాయంత్రం పౌర్ణమి గరుడ సేవను భక్తాదులు, దాతలు, ఆలయ కమిటీ పాలకవర్గం, డైరెక్టర్లు, ప్రజల నడుమ అత్యంత వైభవంగా నిర్వహించారు. అర్చకులు కోనేరు ఆచార్యులు, మకరంద బాబు, భాను ప్రకాష్, చక్రధర్‌లు వేదమం త్రాలు, మంగళ వాయిద్యాలు నడుమ స్వామివారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. గరుడ వాహనంలో స్వామివారిని వివిధ పూలమాలలతో అలంకరింకరించారు. ఆలయ ఈవో దాసెట్టి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ పౌర్ణమి గరుడసేవ అనే కార్యక్రమాన్ని తిరుమల తిరుపతి దేవస్థానంలో నిర్వహించిన పద్ధతి ప్రకారం నిర్వహిస్తున్నామని తెలిపారు. గరుడ సేవకు దాతలుగా మహాలక్ష్మి, భూశెట్టి రామకృష్ణ, రవితేజ, హారిక అండ్ గౌతమ్, సౌమ్య ,నాగమనమ్మ, పిన్ను నాగేంద్ర అండ్ సన్స్ వారు నిర్వహించడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేస్తూ వారిని ఘనంగా కమిటీ తరఫున సత్కరిం చారు. అన్నమయ్య సేవా మండలి వారు ఆలపించిన అన్నమాచార్య సంకీర్తనలు, మహిళల కోలాటం అందరినీ ఆకట్టుకుంది. గరుడ వాహనంలో ఊరేగించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ డైరెక్టర్లు, అన్నమయ్య సేవా మండలి అధ్యక్షుడు పోరాల్ల పుల్లయ్య పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల రథసారధి చంద్రబాబు

- మాజీ జెడ్పీటీసీ రామ్మూర్తినాయుడు ...

విశాలాంధ్ర-(రాప్తాడు)రామగిరి: సంక్షేమ పథకాల రథ సారథి చంద్రబాబు అని.. అయినతోనే అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందుతాయని మాజీ జెడ్పీటీసీ రామ్మూర్తినాయుడు అన్నారు. మండలంలోని గంతిమర్రి గ్రామంలో ఆదివారం టీడీపీ ప్రకటించిన బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ, సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఎమ్మెల్యే తోపు దుర్తి ప్రకాష్‌రెడ్డి ఐదేళ్లలో నియోజకవర్గాన్ని ఎలాంటి అభివృద్ధి చేయలేదన్నారు. మాజీ పరిటాల సునీతతోనే రాప్తాడు అభివృద్ధి సాధ్యమన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పుడున్న పథకాలను కొనసాగిస్తూనే కొత్త పథకాలను అమలు చేస్తామన్నారు. మండల కన్వీనర్ సుధాకర్, ప్రధాన కార్యదర్శి మారుతిప్రసాద్ మాజీ ఎంపీపీ పరంధామ యాదవ్, బాలరాజు, మాధవరెడ్డి, నారాయణ స్వామి, శంకరయ్య, బ్రహ్మ, శరత్, నరసింహులు ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే సంక్షేమం, అభివృద్ధి

విశాలాంధ్ర-ఆత్మకూరు: టీడీపీ అధినేత చంద్రబాబుతోనే రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం సాధ్యమవు తాయని మండల ఇంచార్జి ధర్మవరపు బాలాజీ అన్నారు. మండల కేంద్రంలోని బీసీ కాలనీలో బాబు షూరిటీ, భవిష్యత్తు గ్యారెం టీ, సూపర్ సిక్స్ పథకాల గురించి వివరిం చారు. వైసీపీ పాలనలో అన్ని వర్గాలు అనేక ఇబ్బందులు పడ్డాయన్నారు. దోపిడీలు, దౌర్జన్యా లతో పాలన సాగిందన్నారు. మాజీ మంత్రి పరి టాల సునీతను ఎమ్మెల్యేగా గెలిపించుకుని చంద్రబాబును సీఎం చేద్దామన్నారు. కన్వీనర్ బోయ శ్రీనివాసులు, గడిపూటి నారాయణస్వామి, శశాంక్ చౌదరి, గౌరిదిండ్ల అనిల్ చౌదరి, సర్పంచ్ రమేష్ నాయుడు, వడ్డే నాగేంద్ర, సాఫ్ట్వేర్ సుబ్బారావు, హరి, మాజీ జెడ్పిటిసి కుల్లాయప్ప, మాజీ ఎంపీపీ మారెక్క, మాజీ కన్వీనర్లు మనోరంజని, సూర్యనారాయణ, కృష్ణమోహన్ చౌదరి, హనుమప్ప చౌదరి, బెస్త తిమ్మరాయుడు, అంకె ఆనంద్, కురవ ఆంజనేయులు, బొమ్మయ్య, ఆదెమ్మ, లక్ష్మీదేవి, నరసింహ చౌదరి పాల్గొన్నారు.

ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో మెగా బ్లడ్ క్యాంపు ...

విశాలాంధ్ర-కదిరి: ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో మెగా రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భం గా బ్లడ్ క్యాప్‌ను చిరంజీవి యువత అధ్యక్షుడు లక్ష్మణ్ కుటాల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆదివారం అఖిల భారత చిరంజీవి యువత, రామ్ చరణ్ యువ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో నారాయణ స్వామి, చంద్ర మోహన్, బావాజీ, మురళి, శివ కుమార్, ప్రదీప్, వెంకటేష్, మనోహర్, లక్ష్మణ, రాజేంద్ర, కార్తిక్, హరీష్, వాల్మీకి, దేవలం కార్తిక్, ముని గోపాల్, పవన్ కళ్యాణ్, అనిల్, మధు సుధన్,సాయికుమార్ తదితర మెగాఅభిమానులు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు. లక్ష్మణ కుటాలమనోహర్ మాట్లాడుతూ సమాజం కోసం మంచి చేయాలనే తపనతో మెగాస్టార్ చిరంజీవి అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారని, రక్తదాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

బస్సు బోల్తా.. ఐదుగురికి గాయాలు

విశాలాంధ్ర-చిలమత్తూర్ రూరల్: మండల పరిధిలోని కోడూరు సమీపంలో ఆదివారం తాడిపత్రి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు బోల్తా పడి ఐదు మందికి గాయాలైన సంఘటన చోటుచేసుకుంది, పోలీసులు తెలిపిన వివరాలు... బస్సు బెంగళూరు నుండి బయలుదేరి తాడిపత్రి వెళుతుండగా కోడూరు సమీపముకు రాగానే అదుపుతప్పి బోల్తా పడిందని, దీంతో ప్రయాణిస్తున్న లక్ష్మీ దేవమ్మ(50) బుక్కరాయ సముద్రం, లక్ష్మీనారా యణఅమ్మ (65) తాడిపత్రి, అజయ్ (30) బుక్కరాయసముద్రం, కళావతి (50) ఉరవకొండ, బస్సు డ్రైవర్, కండక్టర్ రామ్మోహన్ (50)లను 108లో హిందూపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

ఇఫ్తార్ విందులో పాల్గొన్న మక్బూల్

విశాలాంధ్ర-కదిరి: మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డులో రైల్వే సుభాహానియ మజీదులో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ పాల్గొన్నారు. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఉపవాస దీక్షలో ఉన్న మైనారిటీ సోదరులు సాయంత్రం 6.30కు దీక్షలు విరమించారు. మసీదులో నిర్వహించిన రోజువారి ప్రార్థనలలో పాల్గొన్నారు. వైసీపీ నాయకులు పరికి సాధిక్ భాష, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ప్రజా కోర్టులో జగన్‌కు శిక్ష తప్పదు

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కందికుంట వెంకట ప్రసాద్

విశాలాంధ్ర-కదిరి: ప్రజా కోర్టులో ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డికి శిక్ష తప్పదని మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. ఆదివారం తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని మాదక ద్రవ్యాలకు కేంద్ర బిందువుగా మార్చేసిన ఘనుడు జగన్ అన్నారు. యువతను తప్పుదోవ పట్టిస్తూ, 25వేల కోట్ల మాఫియాకు జగన్ తెరలేపారని, వీరభద్రరావు ముమ్మాటికీ వైసీపికి చెందిన వ్యక్తి కదా అని ప్రశ్నించ్చారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినా వైకాపా నాయకులు నిబంధనలు ఉల్లంఘిస్తున్న వారిపై చర్యలు లేవన్నారు. వైపీపీ అభ్యర్థికి సెక్యూరిటీని ఎలా కొనసాగిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు చెన్న కేశవులు, మేడ. శంకర్ పాల్గొన్నారు.

క్షయ వ్యాధి పట్ల అవగాహన ఉండాలి

ధర్మవరం ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మాధవి

ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది,, విద్యార్థులు

విశాలాంధ్ర-ధర్మవరం: క్షయ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ మాధవి అన్నారు. ఆదివారం ప్రపంచ క్షయ నివారణ దినోత్సవ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. డాక్టర్ మాధవి మాట్లాడుతూ రెండు వారాలకు మించి తగ్గు సాయంత్రం పూట జ్వరం ఉన్నవాళ్లు ప్రతి ఒక్కరూ ప్రభుత్వ ఆసుపత్రిలో పరీక్షలు చేయించుకొని వ్యాధి నిర్ధారణ అయితే మందులు సక్రమంగా వాడితే వ్యాధి నయమవుతుందని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో టీబీ పరీక్షలు ఉచితంగా చేసి ఉచితంగా మందులు కూడా ఇస్తారని తెలిపారు. క్షయ వ్యాధి టీబీగా మారే అవకాశం కూడా ఉందని తెలిపారు. టీబీ సూపర్‌వైజర్ అహమద్ బాషా మాట్లాడుతూ ప్రతి క్షయరోగికి పౌష్టికాహారం కోసం ప్రతి నెలా రూ.500లు అందజేస్తామని, ప్రతి రోగి మందులు సక్రమంగా వాడుకొని వ్యాధిని నయం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో టబీ యూనిట్ సూపర్వైజర్ కిష్టప్ప, ఎరుకులప్ప, చంద్రకళ, జయమ్మ, బాలాజీ నాయక్, స్టాఫ్ నర్సులు, ఆర్డిటి బత్తలపల్లి విద్యార్థినీలు పాల్గొన్నారు. టీబిని నిర్మూలించే దిశలో అందరి కృషి అవసరమని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పుష్పలత తెలిపారు. 2025వ సంవత్సరానికి టీబిని నిర్మూలించాలని తెలిపారు. కార్యక్రమంలో క్షయ వ్యాధి విభాగం సూపర్వైజర్ రహమత్ భాష, హెల్త్ సూపర్వైజర్స్ రాజశేఖర్ రెడ్డి, ఆరోగ్య కార్యకర్తలు ఆంజనేయులు, బ్రహ్మానందరెడ్డి, ఏఎన్ఎంలు, సిహెచ్ఓలు పాల్గొన్నారు.

శెట్టిపల్లిలో పోలీసుల కార్డెన్ సెర్చ్

విశాలాంధ్ర-పెనుకొండ: మండల పరిధిలోని శెట్టిపల్లి గ్రామంలో ఆదివారం పెనుకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ యుగంధర్, ఎస్సై రాజేష్, పోలీస్, సర్కిల్ సిబ్బంది, బీఎస్ఎఫ్ జవాన్‌లు కలిసి కార్డెన్ సర్చ్ చేశారు. ఎన్నికల దృష్ట్యా గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు బందోబస్తులో జాగ్రత్తలో భాగంగా ఈ కార్డెన్ సర్చ్ నిర్వహించడమైనదనీ ఎవరి ఇంట్లోనూ ఇటువంటి మారణాయుధాలు దొరకలేదని వారు తెలుపుతూ ప్రశాంతవంతమైన ఎన్నికలకు సహకరించాలని ప్రజలకు పిలుపునిచ్చారు గ్రామంలో బీఎస్ఎఫ్ జవానులతో కలిసి కవాతు నిర్వహించారు.

చికెన్ సెంటర్ వ్యాపారి కిడ్నాప్

- పోలీసుల అదుపులో నిందితులు

విశాలాంధ్ర-కొత్తచెరువు: కొత్తచెరువుకు చెందిన ఉప్పు చలపతి ఆదివారం తెల్లవారు జామున కిడ్నాప్‌కు గురయ్యారు. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఆదివారం తెల్లవారు జామున ఆయన చికెన్ సెంటర్ వద్దకు ఇంటి నుండి మోటర్ వాహనంలో బయలుదేరుతుండగా రెండు కార్లలో వచ్చిన 8 మంది ఆయనను బలవంతంగా కిడ్నాప్ చేసి కారులో తీసుకొని బుక్కపట్నం వైపుకు వెళ్ళిపోయారు. పరిసర ప్రాంతాల ప్రజలు వాటిని చూసి కేకలు వేయడంతో భార్య కుటుంబ సభ్యులు వెంటనే అప్రమత్తమై కొత్తచెరువు పోలీసులకు ఫిర్యాదు చేశారు. తక్షణమే వారు ఆ ప్రాంతంలో సీసీ కెమెరాలు పరిశీలించగా వారు బుక్కపట్నం వైపు వెళ్ళినట్టు గుర్తించారు. దీనితో బుక్కపట్నం, ముద్దుగుబ్బ పోలీస్ స్టేషన్ అపర మొత్తం చేయగా ముదుగుబ్బలో కారును ఐదు మంది నిందితులను కిడ్నాప్‌కు గురైన వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరిని కొత్తచెరువు పోలీస్ స్టేషన్‌కి తరలించి విచారణ నిర్వహిస్తున్నారు. అయితే నిందితులు పెనుగొండకు చెందిన ఆయన బామ్మర్ది తనకు అధిక మొత్తంలో డబ్బులు ఇవ్వాలని కిడ్నాప్‌కు గురైన చలపతిని ఆదేశించారని తెలిసింది. ఆయన ఇవ్వకపోవడంతో పథకం ప్రకారమే ఆయనతో పాటు ఏడుగురిని ఇక్కడికి తీసుకొని వచ్చి ఇందుకు పాల్పడ్డారు. మరొక కారులో ముగ్గురు వ్యక్తులు పరారీలో ఉన్నారు. వారికోసం ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశారు. అతి తక్కువ సమయంలోనే పోలీసులు కేసును ఛేదించారు.

సవితమ్మ ఇంటింటా ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ మున్సిపాలిటీ పరిధిలో బోయగెరి వీధిలో ఇంటింటికీ తిరిగి మళ్లీ ముఖ్యమంత్రిగా నారాచంద్ర బాబు నాయుడు చేసుకుందామని పెనుగొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ కోరారు. మొదటగా వాల్మీకి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను పంచుతూ తెలుగు దేశం పార్టీని బలపరచాలని కోరుతూ గడపగడపకు ఓట్లను అభ్యర్థించారు.

పేదలకు వైద్య చికిత్సలు అందించడంలో ఎంతో సంతృప్తి

రోగులకు వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్లు

విశాలాంధ్ర-ధర్మవరం : పేద ప్రజలకు వైద్య చికిత్సలు అందించడంలో ఎంతో సంతృప్తి ఉందని శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయ అభివృద్ధి సంఘం కోశాధికారి, గౌరవ అధ్యక్షులు దాసరి వెంకటేశులు (చిట్టి), అధ్యక్ష కార్యదర్శులు బివి. రమణ, బండి నాగరాజు, సిరివెళ్ల రాధాకృష్ణ, మామిళ్ళ అశ్వర్థ నారాయణ తెలిపారు. ఆదివారం పట్టణంలోని తొగటవీధిలోగల శ్రీ శాంత కళా చౌడేశ్వరి దేవి ఆలయ ఆవరణంలో చౌడేశ్వరి దేవి ఆలయ అభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో 97వ ఉచిత వైద్య చికిత్స శిబిరం నిర్వహించారు. గౌరవ అధ్యక్షుడు దాసరి వెంకటేశులు, అధ్యక్ష కార్యదర్శులు సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ శిబిరం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు నిర్వహించామని 240 మంది రోగులు కు నిష్ణాతులైన వైద్యులచే వైద్య చికిత్సలు అందించి, నెలకు సరిపడా మందులను దాతల చేతుల మీదుగా పంపిణీ చేశామని చెప్పారు. శిబిరానికి దాతలుగా కీర్తిశేషులు చింతా లక్ష్మీ నరసమ్మ, కీర్తిశేషులు చింతా రామకృష్ణా జ్ఞాపకార్థం వీరి కుమారులు చింతా వెంకట రంగయ్య అండ్ చింతా కృష్ణమూర్తి పేరిటన ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఘనంగా సత్కరించారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ వివేక్ కుల్లాయప్ప-దంత వైద్యులు, డాక్టర్ వెంకటేశ్వర్లు-చిన్న పిల్లల వైద్య నిపుణులు, డాక్టర్ సాయి స్వరూప్-జనరల్ అండ్ లాప్రోస్కోపిక్ సర్జన్, డాక్టర్ జై దీపు నేత- గ్యాస్ట్రో అండ్ లాప్రోస్కో సర్జన్) ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. కార్యక్రమంలో సిరివెళ్ల రాధాకృష్ణ, చందా జై చంద్ర, డాక్టర్ వినయ్ కాచర్ల నారాయణస్వామి, విజయ్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, సోమవారం 25, మార్చి 2024

కుంచిటి ఒక్కలిగలు ఏ పార్టీవైపు..

- కాంగ్రెస్ హయాంలో న్యాయం పొందిన కుంచిట ఒక్కలిగలు
- హస్తానికి అండగా ఉంటామంటున్న సామాజికవర్గీయులు
-మడకశిర నియోజకవర్గంలో త్రిముఖపోటీ

విశాలాంధ్ర-గుడిబండ: మడకశిర నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈసారి త్రిముఖ పోటీ నెలకొంది. సామాన్యుడికి ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం ఇచ్చామని వైకాపా అధిష్టానం ఓ వైపు, విద్యావంతుడికి అవకాశం ఇచ్చామని టీడీపీ అదిష్టానం ఓవైపు, సౌమ్యుడికో అవకాశం ఇచ్చామని కాంగ్రెస్ అధిష్టానం మరోవైపు ప్రకటిస్తున్న నేపథ్యంలో మడకశిర రాజకీయాల్లో ప్రముఖ పాత్ర పోషిస్తున్న కుంచిటి ఒక్కలిగలు, దళిత వర్గాల కులాలు ఏ పార్టీకి మద్దతిస్తే ఆ పార్టీ విజయఢంకా మోగించనుంది. గతంలో కాంగ్రెస్ పార్టీ హయాంలో బీసీ జాబితాలో చేరిన కుంచిటి ఒక్కలిగలు దానికి కారణమైన మాజీ మంత్రి రఘువీరారెడ్డి పై కృతజ్ఞతా భావంతో కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలబడటంతో కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం నెలకుంది.

పదేళ్లలో టీడీపీ, వైసీపీ ప్రభుత్వాల హయాంలో దళితులకు కుంచిటీ వక్కలిగలకు ప్రాధాన్యత ఇవ్వకపోవడం ఆ కులాలను ఈ రెండు పార్టీలకు దూరం జరిగారు. గత కాంగ్రెస్ పార్టీ హయాంలో ఈ రెండు కులాలకు ఎంతో కొంత న్యాయం జరిగిందని చెప్పవచ్చు. నియోజకవర్గంలోని ఎస్సీ, ఎస్టీలకు స్పెషల్ ఐఏవై స్కీం కింద 6,275 ఇండ్లు నిర్మించబడమే కాకుండా 10 కోట్ల రూపాయల దారిద్య నిర్మూలన పథకం నిధులతో ప్రతి ఇంటికీ స్వయం ఉపాధి రుణాలు ఇప్పించిన చరిత్ర రఘువీరారెడ్డికి ఉంది.

60 వేల ఓటర్లు ఉన్న ఒక్కలిగలు కేవలం రెండు వేల నుండి మూడు వేల ఓట్లు ఉండే లింగాయత్ సామాజిక వర్గ మాటలు వినాలా అనే లోలోపలే ఒక్కలిగలు మదన పడుతున్నట్లు సమాచారం. ఇటీవల మడకశిరలో ప్రతినిధుల సభలో రఘువీరారెడ్డి మాట్లాడుతూ నిలిచిపోయిన మడకశిర అభివృద్ధిని సాధ్యం చేయడం కోసం కాంగ్రెస్ పార్టీ తరపున సుధాకర్‌ని గెలిపించాలని కోరడం గమనార్హం. అలాగే నిలిచిపోయిన రైల్వే లైన్ పనులు, హంద్రీనీవా ద్వారా నియోజకవర్గంలోని 300 పై చెరువులకు నీళ్లు తీసుకు రావడం, రేకులకుంట గ్రామ సమీపాన 1600 ఎకరాల భూమి నీ భూ సేకరణ ద్వారా అప్పటి ప్రభుత్వానికి అందించడం జరిగిందని, ఈ భూమిలో రాబోయే తరాలకు పరిశ్రమలు ఏర్పాటు చేయడం, ప్రతి ఇంటికి శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం ద్వారా నీళ్లు ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలపడంతో నియోజకవర్గంలోని ప్రజలు ఎక్కువగా కాంగ్రెస్ వైపు మొగ్గుచూపుతున్నట్లు సమాచారం.

గ్రామస్తులతో మమేకమైన కాంగ్రెస్ అభ్యర్థి

విశాలాంధ్ర-గుడిబండ : మడకశిర మాజీ ఎమ్మెల్యే ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కరికెర సుధాకర్ ఆదివారం తన స్వగ్రామం కరికెర గ్రామంలో గ్రామస్తులతో మమేకమయ్యారు. రఘువీరారెడ్డి మంత్రిగా ఉన్నప్పుడు తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కరికెర గ్రామానికి కాంగ్రెస్ ప్రభు త్వం ద్వారా అందించిన అభివృద్ధి, సంక్షేమం గురించి గ్రామ నాయకులతో కలిసి గ్రామస్తులకు వివరిం చారు. సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా పోటీ చేస్తున్న తనను గ్రామ పంచాయతీ నుండి అత్యధిక మెజారిటీతో దీవించాలని కోరారు. అలాగే గతంలో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అభివృద్ధి పనుల జాబితాను తయారు చేశారు. కార్యక్రమంలో మాజీ సింగల్ విండో అధ్యక్షుడు గోవిందరాజులు, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు జయరామిరెడ్డి, యూత్ ప్రెసిడెంట్ రంగస్వామి గోవర్ధన తిప్పేస్వామి రంగనాథ్ భీమరాజు తదితరులు పాల్గొన్నారు.

హిందూపూరంలో బజాజ్ అలియంజ్ జనరల్ ఇన్సూరెన్స్

విశాలాంధ్ర-హిందూపూరం: దేశంలోని ప్రముఖ ప్రైవేట్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీలలో ఒకటైన బజాజ్ అలియంజ్ జనరల్ ఇన్సూరెన్స్, హిందూపూరం పట్టణంలో తన కొత్త కార్యాలయాన్ని, ధనలక్ష్మి రోడ్డు షాప్ నెంబర్ వన్ లక్ష్మీ ఎంక్లేవ్‌లో ఏర్పాటు చేశారు. ఈ వ్యూహాత్మక విస్తరణ భారతదేశంలోని టైర్ 2, టైర్ 3 నగరాల్లో ఇన్సూరెన్స్ వ్యాప్తిని పెంచడం మన పౌరులకు ఆర్థిక స్థిరత్వాన్ని అందించడమే లక్ష్యంగా కలిగి ఉందని బజాజ్ అలియంజ్ జనరల్ ఇన్సూరెన్స్ జియో నేషనల్ హెడ్ అమితేష్ ఆనంద్ తెలిపారు. బజాజ్ అలియంజ్ తమ వినూత్న ప్రోడక్టులు పరిష్కారాలను హిందూపూరం ప్రజలకు మరింత చేరువ చేయాలని లక్ష్యంగా పెట్టుకుందన్నారు. వినియోగదారులు అవసరాలను అవాంతరాలు లేకుండా తీర్చడానికి, టెక్నాలజీతో కూడిన విస్తృత శ్రేణి సేవలను కంపెనీ అందిస్తుందన్నారు. బజాజ్ అలియంజ్ జనరల్ ఇన్సూరెన్స్ దాని ఉనికిని మరింత బలోపేతం చేయడానికి, ఈ ప్రాంతంలో దాని కస్టమర్లకు సేవలు అందించడానికి ఈ కొత్త కార్యాలయం ఒక వ్యూహాత్మక కేంద్రంగా ఉపయోగపడుతుందన్నారు.

వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక కార్యకలాపాలలో, అనుకోని అత్యవసర పరిస్థితుల మధ్య ఆర్థిక భద్రతను అందించడంలో ఇన్సూరెన్స్ కీలక పాత్ర పోషిస్తుందని, అయితే ఇన్సూరెన్స్ ప్రయోజనాలు, ప్రాముఖ్యతను అర్థం చేసుకోవడంలో ఒక అంతరాయం ఉందని అందువల్ల, దాని వ్యాప్తి తక్కువగా ఉంటుందన్నారు. మన దేశంలోని ప్రతి పౌరుడికి సంపూర్ణ ఇన్సూరెన్స్ పరిష్కారాలను అందించడానికి, చేరుకోవడానికి అంకితమైన సంస్థగా మేము, మన దేశంలోని వివిధ ప్రాంతాలలో ఇన్సూరెన్స్ ప్రాముఖ్యతపై అవగాహనను పెంచడానికి ముందస్తుగా ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. టైర్ 2 టైర్ 3 ప్రాంతాల్లో ఈ కార్యాలయలను ప్రారంభించడం ద్వారా మా నెట్‌వర్క్‌ను విస్తరించడం చేస్తున్నామని చెప్పారు.

అక్రమ ఇసుక రవాణాదారుల నుండి రక్షించండి...

విశాలాంధ్ర-తాడిపత్రి: పట్టణంలోని శ్రీనివాసపురం ఓగేటి పెట్రోల్ బంక్ ప్రక్క రెండవ సందు కాలనీ ప్రజలు అక్రమ ఇసుకాసురుల నుండి పరిరక్షించాలని కోరుతున్నారు. తెల్లవారుజామున 3 గంటల నుండి శ్రీనివాసపురంలోని కస్తూరిబా స్కూల్, వృద్ధాశ్రమం ఎదురుగా ఉన్న పెన్నా నదిలోని పండ్ల తోటల నుండి పీర్ల మాన్యం, ఆంజనేయ స్వామి గుడి కాలనీ నుండి పప్పు రోడ్డు, ఓగేటి పెట్రోల్ బంక్ పక్క రెండవ సందు మీదుగా టాక్టర్ల ద్వారా అధిక స్పీడుతో అక్రమ ఇసుక రవాణా చేస్తున్నారని, దీంతో తెల్లవారు జామున ట్రాక్టర్లు వచ్చే అధిక స్పీడు, శబ్దానికి ఎప్పుడు ఏమి ప్రమాదం జరుగుతుందోనని కాలనీవాసులు భయభ్రాంతులకు గురవుతున్నారు. పలుమార్లు అధికారులకు చెప్పినప్పటికీ ప్రయోజనం లేక, అక్రమ ఇసుక రవాణా చేస్తున్న టాక్టర్ల నుండి తమను తామే రక్షించుకోవడానికి కాలనీలో ప్రజలందరం కలిసి కాలనీలోని ట్రాక్టర్లు రాకుండా సిమెంటు దిమ్మలు వేసుకున్నా మని చెబుతున్నారు. ఇలా ఎన్ని రోజులు సిమెంటు దిమ్మలు అడ్డంగా వేసుకోవాలని అధికారులను ప్రశ్నిస్తున్నారు. ఎందు కంటే కాలనీలో ఎవరికైనా ప్రాణాపాయస్థితి కానీ, ప్రమాదాలు సంభవించినప్పుడు అంబులెన్స్ కాలనీలోకి రావాలంటే ఇబ్బంది ఏర్పడుతుందని, అక్రమ ఇసుక రవాణా దారుల నుండి రక్షించాలని అధికారులను కోరారు.

మా పొలం మాకిప్పించండి..

విశాలాంధ్ర-తాడిపత్రి: ఎర్రగుంట పల్లె గ్రామానికి చెందిన దళిత రైతు బుడ్డోల్ల రామ చంద్రమ్మ భర్త రామాంజనేయులు తన భూమి సర్వేనెంబర్ 1060 లో 42 సెంట్లు, సర్వేనెంబర్ 1065-బి లో 1.66 సెంట్లు గల భూమిని మిద్దెళ్ళ రామకృష్ణ రెడ్డి అక్రమంగా దొంగ సంతకాలు సృష్టించి, ఆయన కూతురు అనూష, భార్య మిద్దోళ్ళ రాజేశ్వరి పేర్ల మీద రిజిష్టర్ చేయించు కున్నాడని ఆవేదన వ్యక్తం చేసింది. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ నా భర్తకు బి. రామాంజనేయులుకు అనారోగ్యంగా ఉండటంతో మధ్యవర్తి పెద్ద పడమల గ్రామానికి చెందిన ఓబులేసు ద్వారా పరిచయమైన తాడిపత్రి మండలం కావేరి సముద్రం గ్రామానికి చెందిన మిద్దోళ్ళ రామక్రిష్ణరెడ్డితో రెండుసార్లు రూ.90 వేలు అప్పుగా తీసుకున్నాను. ఆ రోజు మిద్దోళ్ళ రామకృష్ణరెడ్డి నాతో, నా కూతురు శ్రీదేవితో తెల్ల కాగితం మీద సంతకాలు చేయించుకున్నాడు. 8 నెలల తరువాత తాము అసలు 90 వేలు, వడ్డీ 10 వేలు చెల్లించడానికి యం.రామకృష్ణారెడ్డి ఇంటికి వెళ్ళాము. ఈ రోజు నేను శనివారం నేను డబ్బులు ఇవ్వను, తీసుకొను అని చెప్పి మమ్మల్ని మరొక్కసారి రమ్మని చెప్పాడు. వారం తరువాత మరొకసారి అతని చెప్పిన సమయానికి డబ్బులు తీసుకొని వెళ్లగా ఆ రోజు కూడా మాతో డబ్బులు తీసుకోలేదు. ఇలా దాదాపుగా మూడు నెలలపాటు మాతో డబ్బులు తీసుకోకుండా ఇబ్బందులు గురి చేశాడు. కొద్ది రోజుల తరువాత నా భర్త బి.రామంజనేయులు క్రాప్ లోన్ రెన్యువల్ కోసం బ్యాంక్ దగ్గరికి వెళ్ళటంతో బ్యాంక్ మేనేజర్ 1-బి అడగటంతో నా భర్త సచివాలయానికి వెళ్లి చూడగా నా భర్త పేరు మీద ఉన్న 4 ఎకరాల భూమిలో, కేవలం రెండు ఎకరాలు మాత్రమే చూపిస్తున్నది. మిగతా రెండు ఎకరాలు యం.రామకృష్ణారెడ్డి కూతురు అనూష పేరు మీద ఉన్నది. అదే రోజు నేను, నా భర్త, నా కూతురు పట్టణంలో ఉన్న యం. రామకృష్ణారెడ్డి ఇంటి దగ్గరికి వెళ్లి, నా భర్త పేరు మీద ఉన్న 4 ఎకరాల భూమిలో, రెండు ఎకరాలు మీ పేరు చూపిస్తుందని అడగగా, మా మీద కోపంతో మాదిగ దాన అని అసభ్యకర మాటలతో మాట్లాడి ఎవరికి చెప్పు కుంటావో చెప్పుకో అని మమ్మల్ని చాలా దారుణంగా నీచంగా తిట్టి, నా భర్తను, కూతురిని కొట్టడానికి వచ్చాడని, అధికారులు స్పందించి న్యాయం చేయాలని వేడుకొన్నది.

పెయింటర్ కుటుంబానికి ఆర్థిక సహాయం...

విశాలాంధ్ర-తాడిపత్రి: పట్టణానికి చెందిన పెయింటర్ కార్మికుడు గుర్రప్ప శనివారం. అనారోగ్యం కారణంగా మృతి చెందాడు. దీంతో విషయం తెలుసుకున్న భవన నిర్మాణ కార్మికుల ఆధ్వర్యంలో గుర్రప్ప మృతదేహానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు రూ.15 వేల ఆర్థిక సాయం అందించారు. భవిష్యత్తులో వారి పిల్లల ఉన్నత చదువులకై మరింత సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ సంఘం అనంతపురం జిల్లా అధ్యక్షులు మైదుకూరు ఆంజనేయులు, రాష్ట్ర కార్పెంటర్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు నబీ రసూల్, పట్టణ కార్పెంటర్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు సీఎం. పీర, పాల్గొన్నారు.

మాజీ జెడ్పీటీసీ కుమారుడి వివాహానికి మాజీ మంత్రి హాజరు

విశాలాంధ్ర-బొమ్మనహాల్: బొమ్మనహాళ్ మాజీ జెడ్పిటిసి కుమ్మరి మల్లికార్జున కుమారుడి వివాహం బళ్ళారిలో ఓ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం వైభవంగా జరిగింది. ఈ వివాహానికి తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు మాజీ మంత్రి రాయదుర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కాలువ శ్రీనివాసులు, ఉరవకొండ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పయ్యావుల కేశవ్ లు వధూవరులను ఆశీర్వదించారు. తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ బలరాం రెడ్డి, రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షులు కొండాపురం కేశవరెడ్డి, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు ఎర్రగుంట్ల వెంకటేశులు, చంద్రహాస్, పయ్యావుల అనిల్, మాజీ జెడ్పిటిసి జగన్నాథ్ రెడ్డి, కొత్తపల్లి తిమ్మరాజు, కొత్తపల్లి మహేంద్ర, చలపతి, హనుమంత్ రెడ్డి, నే మకల్ బసప్ప, నవీన్, గోవింద్ రెడ్డి, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

పేకాటరాయుళ్లు అరెస్ట్

- రూ. 13,300 నగదు, మూడు ద్విచక్రవాహనాలు, కారు స్వాదీనం

దాడులు నిర్వహించిన పోలీసులు

విశాలాంధ్ర-లేపాక్షి: లేపాక్షి మండలంలోని కుర్లపల్లి గ్రామ సమీపంలో ఆదివారం సాయంత్రం ఎస్ఐ గోపి ఆధ్వర్యంలో పోలీసులు పేకాట స్థావరాలపై దాడులు నిర్వహించారు. తమకు రాబడిన సమాచారం మేరకు పేకాట ఆడుతున్న వారిపై దాడులు నిర్వహించామని ఎస్ఐ పేర్కొన్నారు. ఇందులో ఏడుగురిని అదుపులోకి తీసుకుని వారి వద్ద వున్న రూ.13300 నగదుతో పాటు మూడు ద్విచక్రవాహనాలు, కారు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. వీరిపై కేసు నమోదు చేసుకుని చేసినట్టు ఆయన పేర్కొన్నారు. మండలంలో ఎక్కడైనా పేకాట మట్కా, కర్ణాటక మద్యం వ్యాపారాలు జరిపితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు.

సూపర్ సిక్స్ పథకాలతో మారనున్న ప్రజల జీవిత చక్రం

పెనుగొండ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ

విశాలాంధ్ర-పరిగి : తెలుగుదేశం పార్టీ తన మేనిఫెస్టోలో భాగంగా ప్రవేశపెట్టిన ఆరు పథకాలు సాధారణ మనిషి జీవిత చక్రాన్ని మారుస్తుందని పెనుగొండ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ పేర్కొన్నారు. ఆదివారం నియోజక వర్గంలోని పరిగి మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే ప్రవేశపెట్టే సూపర్ సిక్స్ పథకాలు సాధారణ మానవుని జీవిత ఘమనాన్ని మార్చివేస్తాయని పేర్కొన్నారు. వైసిపి పాలనలో కల్తి మద్యం, ఇసుక దందాలు, మట్టి మాఫియాలు, మహిళలపై దాడుల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని భారత దేశంలోనే మొదటి స్థానంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిలబెట్టారని విమర్శించారు. పాతాళంలో మునిగిపోయిన రాష్ట్రాన్ని అభివృద్ధిలోకి తేవాలంటే నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని పేర్కొన్నారు.

దాతృత్వం చాటిన దాతకు సన్మానం

ఆలయ ముఖద్వారానికి రూ.2.50 లక్షలు అందజేత

దాత వీర జిన్నప్పను సన్మానిస్తున్న గ్రామస్తులు, వైసీపీ నాయకులు

విశాలాంధ్ర-పెనుకొండ: మండల పరిధిలోని చిన్నపరెడ్డిపల్లి గ్రామంలో ఇటీవల దాతల సహకారంతో ఆంజనేయ స్వామి ఆలయాన్ని నిర్మించి ఆంజనేయస్వామి విగ్రహ ప్రాణ ప్రతిష్ట యజ్ఞులు హెూమాలు కార్యక్రమాలు నిర్వహించారు. రూ.2.50 లక్షల ఖర్చు కాగల ఆలయ ఆర్చి ముఖ ద్వారం నిర్మించుటకు గ్రామానికి చెందిన వీర జిన్నప్ప పెద్ద మనసుతో ముఖ ద్వారం నిర్మించుటకు ముందుకు రావడంతో ఆదివారం ఆయనకు గ్రామస్తులు, వైసీపీ నాయకులు చిరు సన్మానం చేశారు. వీర జిన్నప్ప చిన్న వ్యవసాయదారుడు. ఇలాంటి దాతలు ముందుకు రావడం వల్ల ఆలయాలు, అలాగే గ్రామాభివృద్ధి కూడా బాగా ఉంటుందని రాష్ట్ర వైసీపీ లీగల్‌సెల్ జాయింట్ సెక్రెటరీ నాగరాజు కొని యాడారు. ఈ కార్యక్రమంలో రాము, అమర్, నాగేంద్ర, వెంకటేష్ గౌడ్, రామాంజనేయులు, ఆంజనేయస్వామి అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి పల్లె సమక్షంలో టీడీపీలో చేరిన 97 వైసీపీ కుటుంబాలు

విశాలాంధ్ర-ఓడిసి రూరల్: మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ పత్తి చంద్రశేఖర్‌ల సమక్షంలో ఆదివారం వైయస్సార్సీపీ నుండి పలువురు టిడిపిలోకి చేరారు. ఈ సందర్భంగా పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ మండల పరిధిలోని పెద్దగుట్లపల్లి గ్రామం నుండి 71 కుటుంబాలు, దాదిరెడ్డిపల్లి గ్రామంలో 26 కుటుంబాలు, వైయస్సార్సిపి నుండి టిడిపిలోకి చేరారని అన్నారు, భావితరాల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలన్న, రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించాలన్న టిడిపి తోనే సాధ్యం అని అన్నారు, టిడిపి అధికారంలోకి వస్తే చదువుకునే ప్రతి విద్యార్థి తల్లి ఖాతాలో సంవత్సరానికి15000, వందనం పేరుతో జమ చేస్తామన్నారు,19 నుండి60 సంవత్సరాలు ఉన్న మహిళలకు ఆడబిడ్డ నిధి కింద సంవత్సరానికి 18000 జమ చేస్తామన్నారు, అలాగే 50 ఏళ్లు నిండిన బీసీ వర్గాలకు ప్రతి నెల పెన్షన్ , ప్రతి నిరుద్యోగి నెలకు రూ.3 వేల నిరుద్యోగ భృతి ఇస్తామని తెలిపారు, పెద్దగుట్లపల్లిలో వైసిపి నుండి చంద్రశేఖర్ రెడ్డి బాబు రెడ్డి అనిల్ కుమార్ విశ్వనాథరెడ్డి నిర్మలమ్మ సరస్వతమ్మ ఆది లక్ష్మమ్మ శైలజ రాజు పట్టాభి అనిల్ కుమార్ రమణమ్మ కవిత శిరీష సుజాత రమేష్ జయమ్మ అలివేలమ్మ వీరప్ప నరేష్ అమర రాజశేఖర కాపులమ్మ అన్సర్ శ్రీనివాసులు ఆంజనేయులు ఈశ్వరప్ప హనుమంతు మేకల ఈశ్వర్ శంకర్ రెడ్డి సుదర్శన్ మంజుల దాదిరెడ్డిపల్లి నుండి సోమశేఖర్ రెడ్డి వీరారెడ్డి భయపరెడ్డి హనుమంత్ రెడ్డి కోటప్ప వెంకటేష్ వెంకటస్వామి పాపిరెడ్డి హరినాథ్ నాగమణి ధనుంజయ దినేష్ లోకేష్ కిష్టప్ప లక్ష్మన్న రమణ లవప్ప సురేంద్ర మల్లికార్జున ఉత్తం రామచంద్ర చిన్న వెంకటరమణ రేపన్న రాజు బాలప్ప మురళి ఉమాశంకర్‌రెడ్డి షామీర్ టిడిపిలో చేరారు,

హిందూపురం పార్లమెంట్ అభ్యర్థికి అపూర్వ స్వాగతం..



విశాలాంధ్ర-పెనుకొండ: హిందూపురం పార్లమెంట్ ఉమ్మడి అభ్యర్థి బికె పార్థసారథికి ఆదివారం పెనుకొండలోని వై జంక్షన్ నుండి పార్టీ కార్యాలయం వరకు కార్యకర్తలు అపూర్వ స్వాగతం పలికారు. భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు మొదట తతను అనంతపురం పార్లమెంటు అభ్యర్థిగా ఖరారు చేశారని, హిందూపురం పార్లమెంటు, పెనుకొండ నియోజకవర్గానికి నాకు ఉన్న అనుబంధాన్ని వివరించడంతో పాటు గత 40 సంవత్సరాలుగా నన్ను నమ్ముకున్న క్యాడర్‌ను కాపాడవలసిన బాధ్యత నా మీద ఉందని తెలిపాను. నా అభ్యర్థనను మన్నించి హిందూపురం పార్లమెంటు ఉమ్మడి అభ్యర్థిగా నన్ను ఎంపిక చేసినందుకు పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడుకి, నా కోసం పనిచేసే ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.

చవ్వా గోపాల్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు

కేక్‌కట్ చేయించి సంబరాలు చేసుకున్న అభిమానులు

కేక్‌కట్ చేస్తున్న చవ్వాగోపాల్‌రెడ్డి అభిమానులు

విశాలాంధ్ర-యాడికి: తెలుగుదేశం సీనియర్ నాయకుడు క్లాస్ వన్ కాంట్రాక్టర్ చవ్వాగోపాల్ రెడ్డి జన్మదినం సందర్భంగా శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కోన రోడ్డులోని చవ్వా గోపాల్ రెడ్డి కార్యాలయంలో అభిమానులు కార్యకర్తలు కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ రుద్రమ నాయుడు, మాజీ ఎంపిటిసి దడియాల ఆది, గండికోట లక్ష్మణ్, తాంద్ర విక్రమ్, దేరంగుల రాజశేఖర్, మధురాజ్, సెల్ పాయింట్ చాంద్ బాషా, నరసింహులు, ఉప్పలపాడు రామకృష్ణ, నరసింహ చౌదరి, కోడూరు నీలకంఠారెడ్డి. మహిళలూ పాల్గొన్నారు.

క్షయవ్యాధి నివారణపై ర్యాలీ....

- చికిత్స ద్వారా వ్యాధిని కట్టడి చేయొచ్చు..
- లింగాధాల్‌లో వైద్య సిబ్బంది ర్యాలీ...

విశాలాంధ్ర-బొమ్మనహాళ్ : ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినో త్సవం సందర్భంగా వైద్యాధికారులు కుమార్ రాజ గీత భార్గవి ఆధ్వర్యం లో వైద్య సిబ్బంది ఆదివారం మండలంలోని లింగాధాల్ గ్రామంలో క్షయవ్యాధిపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. మైకో బాక్టీరి యమ్ టు బెర్కలోసిస్ అనే సూక్ష్మ జీవి ద్వారా ఈ వ్యాధి వ్యాపిస్తుంది. దగ్గడం తుమ్మడం ద్వారా సూక్ష్మజీవి గాలి ద్వారా ఒకరి నుంచి ఇంకొకరికి వ్యాపిస్తుంది...వ్యక్తిగత పరిశుభ్రత, పౌష్టికా హార లోపం వల్ల వ్యాధి వస్తుందని,. భహు లౌషిధ చికిత్స, డాట్ ద్వారా ఈ వ్యాధిని పూర్తిగా నివారించవచ్చని చెప్పారు. మూడు వారాలకు మించి దగ్గు, సాయంత్రం వేళ జ్వరం, బరువు తగ్గడంతో ఇది క్షయ వ్యాధిగా అనుమా నించి గల్లా పరీక్ష చేయించాలని తెలియజేయడం జరిగింది. ఆరోగ్య కార్యకర్త వెంకటరమణ ఆశలు మంజుల, గంగమ్మ పాల్గొన్నారు.

లింగాధాల్‌లో, ఉద్దేహాల్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది...

క్షయ లక్షణాలుంటే వైద్యులను సంప్రదించాలి

విశాలాంధ్ర-బొమ్మనహాల్: క్షయ వ్యాధి పూర్తిస్థాయిలో నిర్మూలించే బాధ్యత మన అందరిపై ఉందని బొమ్మనహల్ వైద్య సిబ్బంది అన్నారు. ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం పురస్కరించుకొని ఆదివారం మండలంలోని ఉద్దేహాల్ గ్రామంలో క్షయ వ్యాధి నిర్మూలనకు సంబంధించిన ర్యాలీని వైద్య సిబ్బంది ప్రారంభించారు. వైద్య సిబ్బంది మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో క్షయ వ్యాధి నిర్మూలనపై అవగాహన లేక చాలామంది ఇబ్బందులు పడుతున్నారని, గ్రామాలలో ఎవరికైనా క్షయ వ్యాధి లక్షణాలు ఉంటే వారు వెంటనే ఆసుపత్రులకు టెస్టులు చేయించుకుని మందులు వాడితే క్షయ వ్యాధి నుండి రక్షణ పొందవచ్చు అని వైద్య సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్లు జైనాబి, గోవర్ధన్ పాల్గొన్నారు.